క్లుప్తంగా

నేటి రాత్రి వీరన్న సన్నిధి మూసివేత

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయం నేటి రాత్రి(శని వారం) 1.04గంటల నుంచి 2.33 గంటల వరకు చంద్రగ్రహణం ఉన్నందున మూసివే యనున్నట్లు ఆలయ ఈఓ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి 29వ తేదీ ఉదయం 4గంటలకు ఆలయ ద్వారం తెరిచి సంప్రోక్షణ చేసిన అనంతరం 5.30గంటల నుంచి స్వామి వారి దర్శనం ఉం టుందని భక్తులు గమనించాలని సూచించారు.

కోకన్వీనర్‌గా వెంకన్న



దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ కోకన్వీనర్‌గా మండలం లోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన ధర్మా రపు వెంకన్నను నియమిస్తున్నట్లు పార్టీ వర్గా లు శుక్రవారం తెలిపాయి.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

గూడూరు: మండలంలో వరిధాన్యం కొను గోలు కేంద్రాలను పంటలు చేతికి వచ్చేలోపు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఐకేపీ, పీఏసీఎస్, జీసీసీ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రతీ సంవత్సరం మాదిరిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధరను రైతుకు అందిస్తూ, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవీందర్ పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయండి



గార్ల: విప్లవ వీరుల వారోత్సవాలను నవం బర్1 నుంచి 9వరకు గ్రామగ్రామాన నిర్వహిం చాలని ఎన్డీ పార్టీ జిల్లా నాయకుడు జి.సక్రు పిలుపునిచ్చారు. శుక్రవారం గార్లలో ఏర్పాటు చేసిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమికోసం భుక్తికోసం భారతదేశ విముక్తి కోసం సాగిన విప్లవోద్య మంలో మృత్యువుని ముద్దాడి అమరులైన అమరవీరులకు గ్రామగ్రామాన సంస్మరణ సభలు పెట్టాలని సూచించారు. సమావేశంలో ఎస్ మనోహర్, ఎం వీరభద్రం, సీహెచ్ గణేష్, శ్రీను, మాన్యా, సీహెచ్ మంగయ్య, మం గీలాల్, సక్రు, తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం



నెహ్రూసెంటర్: తెలంగాణ మాలమహానాడు 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా సంఘం జెండాను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆవిష్కరించారు. కార్యకరమంలో యాకయ్య, కొత్తపల్లి కేశవరావు, సూర్నపు ముత్తయ్య, గులగట్టు మురళీ, కాగిత శ్రీనివాస్, పాక రాధాకృష్ణ, సాత్విక్, సాయి, అరవింద్, మహేష్, రవితేజ, నరేష్, సర్వేష్, సాయి, కృష్ణ, వెంకటాద్రి పాల్గొన్నారు.

నెల్లికుదురు: మాలలు పటిష్టంగా ఉండి హక్కుల కోసం పోరాడేందుకు జిల్లా, మండల కమిటీలను నియమించినట్లు పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ అన్నారు. మండల కేం ద్రంలో మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల అధ్య క్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, రాం బాబు, సంజీవ, రజనీకుమార్, వెంకన్న, రామ చంద్రు, యాకయ్య, అనిల్, సత్తయ్య, కిరణ్ పాల్గొన్నారు.

బెల్టుషాపులపై దాడులు



దంతాలపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం తొర్రూరు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు ఆధ్వర్యం లో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఓ హోటల్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.10వేల మద్యం స్వాధీనం చేసుకొని హోటల్ యజమాని రామనర్సయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ భాస్కర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సత్యప్ర సాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి దిగజారుడు రాజకీయాలు

- రైతు బంధు పథకం నిలిపివేయాలనడంపై బీఆర్‌ఎస్ రాస్తారోకో



డోర్నకల్: నిరసన తెలుపుతున్న నాయకులు



మరిపెడలో ధర్నా చేస్తున్న రైతులు



దంతాలపల్లి: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



చిన్నగూడూరు: మండల కేంద్రంలో..

డోర్నకల్: ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. రైతుబంధు ఆపాలంటూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని వ్యతిరేకి స్తూ స్థానిక గాంధీసెంటర్‌లో శుక్రవారం పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటి లింగం, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రైతులపై కపట ప్రేమ

కురవి: రైతులపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ ఒలక బోస్తున్నదని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోటలాలయ్య అన్నారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేయడాన్ని నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు ముండ్ల రమేష్, వెంకటరెడ్డి, భాస్కర్, రవి, గోవర్ధన్‌రెడ్డి, రమేష్, భద్రయ్య, రాంచంద్రయ్య, నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసేది కాంగ్రెస్

మరిపెడ: రైతు బంధు నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన నేప థ్యంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మరిపెడలోని జాతీయ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, రేఖ వెంకటే శ్వర్లు, సయ్యద్ లతీఫ్, అంబటి వెంకటరెడ్డి, బోడ రెడ్డి, మూడు బాలాజీనాయక్, దిగజర్ల శ్రీనివాస్, రాందాస్, కిషన్, బాలాజీ, వస్రాం పాల్గొన్నారు.

చిన్నగూడూరు: రైతుబంధు నిలిపేయాలని కాంగ్రె స్ నాయకులు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ మం డల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, వైస్‌ఎంపీపీ వీరన్న, సర్పంచ్ మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి కాంగ్రెస్

దంతాలపల్లి: రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అని మం డల రైతుసమన్వయ సమితి కోఆర్డినేటర్ ఒలాద్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్

మరిపెడ: రైతులకు రైతు బంధు నవంబర్ 2వ తేదీలోపు ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌కు చెబితే దానిని వక్రీకరించి గ్లోబల్ ప్రచారం చేస్తున్నా రని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ.. రైతు బంధును వక్రీకరించి నిలిపివేయా లని బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రైతులు అర్థం చేసు కోవాలని ఆయన కోరారు. ఆయనతోపాటు వెం కటరెడ్డి, అప్సర్, పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమంలో నాయకులు సోమేష్, రొయ్యల సురేష్, కన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభను జయప్రదం చేయండి



బయ్యారం: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం: ఇల్లందు బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ నవంబర్ 1న ఇల్లందులో సీఎం కేసీఆర్ పాల్గొనే ఎన్నికల బహిరంగసభను విజయ వంతం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పిలుపు నిచ్చారు. బయ్యారంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. మండలంలోని 12 ఎంపీటీసీల పరిధిలో నుంచి 10వేల మందిని బహి రంగసభకు తరలించాలన్నారు. సమావేశంలో గ్రం థాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్, వైస్ ఎంపీపీ గణేష్, ఎంపీటీసీ కుమారి, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, సత్యనారాయణ, ఆర్‌ఎస్‌ఎస్, ఆత్మ కమిటీ సభ్యులు సోమిరెడ్డి పాల్గొన్నారు.

గార్ల: ఇల్లందులో నవంబర్ 1న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయా లని బీఆర్‌ఎస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు రంగనాథ్ శుక్రవారం పిలుపునిచ్చారు. సమావేశం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మార్కెట్ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, శ్రీను, ఎంపీపీ శివాజీచౌహాన్, ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ ధరావత్ సక్రు రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- మంత్రి దయాకర్‌రావు



ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

తొర్రూరు రూరల్: ప్రతిపక్షాల మాటలు నమ్మి మోస పోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబె ల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలం లోని భోజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాలోతు రమేష్, యూత్ నాయకులు సం దీప్, ప్రతాప్, భాస్కర్, అశోక్, రవి, సాయి, మురళి, నవీన్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే హరిపిరాల గ్రామ శివారు కాశెగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ హుస్సేన్, షేక్ మదార్, ఎండీ ఖాదర్, షేక్ ఇమామ్, షేక్ అక్బర్, ఎండీ ముజీద్ తదితరులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసు మర్తి సీతారాములు, సర్పంచ్ మాలోతు కాలు నాయక్, నాయకులు కోటి రామ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సమగ్రాభివృద్ధి



ప్రచారం చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

పెద్దవంగర: కేంద్ర ప్రభుత్వ నిధులతో అన్ని రం గాల్లో అభివృద్ధికి అడుగులు పడ్డాయని బీజేపీ పాల కుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాల కుర్తి నియోజకవర్గంలో గత పాలకులు చేసిన అభి వృద్ధి శూన్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో అభివృద్ధి చేస్తూ తామే అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో ప్రజలు బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు సుధాకర్, వడ్డె కొత్తపల్లి ఎంపీటీసీ ఝాన్సీ, నాయకులు శ్రీమాన్, తలారి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

కేసముద్రం: మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళీనాయ క్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కోశాధికారి వసంత రావు, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, పోకల శ్రీనివాస్, వెంక టరెడ్డి, తాజుద్దీన్, అల్లి అశోక్, చిట్ల సంపత్, సామ సుధాకర్‌రెడ్డి, బైరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: మహబూబాబాద్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళీనాయక్ పేరు ప్రకటించడంతో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకు న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి చిట్టి వెంకన్నయాదవ్, యూత్ కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు బొల్లికొండ మధుగౌడ్, పూజారి శం కర్‌గౌడ్, హెచ్ శివ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సరిత

తొర్రూరు: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెం పొందించుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత సూచించారు. శుక్రవారం తొర్రూరులోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశా లలో ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షత బాలికల భద్రత -చట్టాలు అనే అంశంపై అవగాహన సదస్సులో సరిత మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు, పరిచయ స్తులు, సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే నిర్భయంగా డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. మానవ అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడులను నివారించేందుకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ లాలు, న్యాయ వాదులు లింగాల శ్రీనివాస్, గణపురం రామకృష్ణ, ధరావత్ నాగేశ్వర్, కృపావతి, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరికలు



అమిత్‌షా సమక్షంలో చేరుతున్న నాయకులు

గూడూరు: మండలంలోని పలు గ్రామాల బీఆర్‌ఎస్ సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సూర్యాపేట జిల్లాలో జరిగిన బీజేపీ జన గర్జన సభలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా సమక్షంలో పార్టీలో చేరారు. వీరితోపాటు మానుకోట జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు చేరారు. వారిలో గూడూరు మండ లానికి చెందిన మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి, దామరవంచ సర్పంచ్ కొమ్మాలునాయక్, నాయకప ల్లి సర్పంచ్ శశిరేక, కుమారుడు ధర్మేష్‌రెడ్డి, అప్ప రాజ్‌పల్లి సర్పంచ్ విజయశ్రీ, మాజీ ఎంపీటీసీ చెవిటి అయిలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల సుధీర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, బోడ రాజారాం, మల్లయ్య, వెంకన్నతోపాటు మానుకోటకు చెందిన నాయకులు అశోక్, ఉపసర్పంచ్ మధునాయక్, బిక్కు, దాసరి శ్రీనివాస్, తదితరులు చేరారు.

సభలో బంగారు గొలుసు చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసముద్రం మండ లం అర్పనపల్లి కిష్టాపురం తండాకు చెందిన మాజీ సర్పంచ్ బానోత్ గోరి మెడలోని తులంన్నర బం గారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు అపహ రించారని ఆమె పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై మహబూబాబాద్ రూరల్ ఎస్సై రాంచరణ్ ను వివ రణ కోరగా బాధితురాలు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని తెలిపారు.

పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు



స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

గార్ల: వేంటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భం గా శుక్రవారం వేట వేంకటేశ్వరస్వామి సమేత శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, మర్రిగూడెంలో నేటి నుంచి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు బయలుదే రాడు. స్వామివారిని గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ 100 కేజీల పూలు తెప్పించగా, అర్చకులు పూలమాలలతో అలంకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్ఠించి మేళతాళాలతో గార్ల పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని భక్తి పారవశ్యం పొం దారు. కార్యక్రమంలో మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జిరాములు, జిల్లా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కవిత, ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్, వైస్ చైర్మన్ బూడిద రాణి, మల్లం నరేందర్, రమే ష్‌బాబు, ఎస్సై బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

అభిమానులను అడ్డుకున్న పోలీసులు



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్త లు తరలివస్తుండగా వారిని పోలీసులు అడ్డుకు న్నారు. సభా వేదిక సమీపంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్ల గుండా ద్విచక్రవాహనాలు, సాధార ణ జనం వస్తుండగా వారిని ఆపడంతో పోలీసులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. అదే విధంగా సీఎం కేసీఆర్ దిగడం కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లే దారిలో సీఎం దిగి ఆశీర్వాద సభకు వచ్చి మాట్లాడుతుండగా కొంత మంది జనం అటు వైపుగా వెళ్తున్నప్పుడు కూడా పోలీసులు అడ్డుకు న్నారు. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమమైతే పోలీసులు నిబంధనలు పెట్టాల్సి ఉండగా రాజకీయ సభ సందర్భంగా బందోబస్తు పేరుతో విధులు నిర్వ హించి ప్రజల్ని అడ్డుకోవడంపై వారు తీవ్ర అసహ నానికి గురయ్యారు. ఈక్రమంలో కొంత మంది సభాస్థలికి చేరుకోకుండానే వెనుదిరిగి వెళ్లారు. పోలీసులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ జనాలపై లాఠీచార్జ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

కురవి: ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ కుటుంబ పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ పాల నకు చరమగీతం పలకాలని సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివారులోని గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు శ్రీనివాస్, వెంకన్న, గుట్టయ్య, నితిన్, వీరన్న పాల్గొన్నారు.

గులాబీ శ్రేణుల ఎన్నికల ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంలో గులాబీ శ్రేణు లు శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెల వాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్ మల్లయ్య, గ్రామపార్టీ అధ్య క్షుడు గండి ఉప్పలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బయ్యారం: మండలంలోని కాచనపల్లి పం చాయతీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో నుంచి శుక్రవారం భద్రా ద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య సమక్షంలో కాం గ్రెస్‌లో చేరారు.

గూడూరు: మండలంలోని గాజులగట్టుకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు ధరంసోతు సుమన్, బోడ రాజు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి. యాకూపాష ఆధ్వర్యంలో కాం గ్రెస్‌లో చేరారు. వారికి ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలను చైతన్యవంతం చేయాలి

కురవి: ఉన్నత చదువులు చదివిన విద్యావంతు లకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతు న్నారని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఇంటింటికి వెళ్లి నిరుద్యోగులు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ విద్యార్థిని, కొత్తూ రు(సీ) గ్రామ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ కొంపెల్లి స్వాతి అన్నారు. శుక్రవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో నిరుద్యోగుల జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ కన్వీనర్‌గా ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేస్తున్న స్వాతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అల్పాహారంతో విద్యార్థులకు ఆరోగ్యం

గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతాన్ని పెంచి, డ్రాపౌట్ తగ్గించి, విద్యార్థులలో పోష కాహార లోపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అల్పా హారం కార్యక్రమం చేపట్టిందని ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో శుక్రవారం ఆయన ప్రారం భించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భిక్షపతి, సుజాత, రవి, సీఆర్‌పీ శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌పై పల్టీకొట్టిన కారు



గూడూరు: మండ లంలోని బ్రాహ్మ ణపల్లి సమీప ఎన్ హెచ్‌పై వెళ్తున్న ఓ కారు శుక్రవారం ప్రమాదవశాత్తు అదుపుతప్పి పల్టీకొట్టి రోడ్డు కింద పడిపోయింది. ములుగు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి కారులో ఖమ్మం వెళ్తున్నాడు. గూడూరు దాటాక బ్రాహ్మణపల్లి సమీపంలో ఎదురుగా ఓ ద్విచక్రవాహనం రావడం తో తప్పించబోయి మోరీని ఢీకొట్టి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాల య్యాయి. వెంటనే గూడూరు సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా బిచ్చానాయక్

కేసముద్రం: ఎంసీపీఐ(యూ) మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన జాటోత్ బిచ్చా నాయక్‌ను, శుక్రవారం హైదరాబాద్ ఓంకార్ భవన్‌లో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాద గొని రవి, బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్ర కాశ్ అధికారికంగా ప్రకటించినట్లు ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

కేసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో ఎస్‌వీఈఈపీలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ హెల్ప్‌లైన్, సీవిజిల్ మొబైల్ అప్లికేషన్ అంశాలను విద్యార్థులకు వివరించినట్లు హెచ్‌ఎం రాజు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, శ్రీవిద్య, మధు, యాదగిరి, సదయ్య, సురేష్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులను సరిచేయాలి

కేసముద్రం: ఓటర్ల జాబితాలో తప్పుగా వచ్చిన ఓట్లను వెంటనే సరిచేయాలని శుక్రవారం మం డల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు కల్వల సర్పంచ్ గంట సంజీవ రెడ్డి తెలిపాడు. గ్రామంలోని ఒక కుటుంబంలోని ఓట్లు ఒకేచోట కాకుండా, వివిధ బూత్‌లతో వచ్చా యని, కల్వల గ్రామానికి చెందిన 500లకు పైగా ఓట్లు, పక్కగ్రామమైన గాంధీపురంజీపీ పరిధిలోని బూత్‌లో వచ్చాయని, దీనిని గుర్తించి సరిచేయా లని కోరినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ టికెట్ భూపాల్‌కు ఇవ్వాలి



కురవి: డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ భూపాల్‌నాయక్‌కు ఇవ్వాలని ఐక్య కుల, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా సామాజిక తెలంగాణ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ వెన్నపూజా పరశురాజ్ మాట్లా డుతూ.. టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ ఓడిపోతుం దని తెలిపారు. కార్యక్రమంలో వాసునాయక్, గాం ధీనాయక్, బీమానాయక్, విష్ణునాయక్, వెంకన్న, రాందాస్, వెంకన్న పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్టు

కేసముద్రం: సీఎం కేసీఆర్ సభ ఉండటంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ఉండేందుకుగాను, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటిమహేందర్‌రెడ్డి, బీజేపీ మం డల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, సీపీఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు శివారపు శ్రీధర్ లను శుక్రవారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

కాల్వకు మరమ్మతులు చేపట్టాలి



డీఈకి వినతిపత్రం ఇస్తున్న రైతు రవీందర్

మరిపెడ రూరల్: ఎస్సారెస్పీ కాల్వ మరమ్మతులు చేపట్టి రైతాంగానికి సాగు నీరు అందేలా చూడాలని నీటి పారుదల శాఖ డీఈ సాగర్‌కు మండలంలోని తాళ్ల ఊకల్ రైతులు శుక్రవారం వినతిపత్రాన్ని అం దజేశారు. ఈసందర్భంగా బాధిత రైతులు మాట్లా డుతూ.. మండలంలోని బుర్హాన్‌పురం మీదుగా తాళ్లఊకల్ చెరువు సరఫరా అయ్యే 3ఎల్ఆర్ ఎస్సా రెస్పీ ఉపకాల్వ మట్టి, రాళ్లతో పూడిపోయింద న్నారు. దీంతో సాగునీరు సరఫరా కాక బావుల్లో జలాలు పూర్తిగా అడుగంటుకొని పోయాయన్నారు. చేతికి అందొచ్చిన వానాకాలం పంట వరికి, పత్తికి నీరందక పంట ఎండిపోతున్నాయని రైతులు ఆవే దన వ్యక్తం చేశారు. అదేవిధంగా సాగు చేసిన మిర్చి, మొక్కజొన్న పంటలకు నీరందక ఇబ్బంది లు పడుతున్నామన్నారు. తక్షణమే నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ఎస్సారెస్పీ కాల్వ మర మ్మతులు చేపట్టి సాగు నీటి జలాలు విడుదల చేయాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు ఇరుగు రవీందర్, వెంకన్న, ఉపేందర్, వీరమ్మ, రామన్న, వెంకటేష్, మల్లయ్య, సోమయ్య, కారిం గుల ఉపేందర్, లింగయ్య, బిచ్చు పాల్గొన్నారు.

కుంటలో పడి వృద్ధుడి మృతి

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామ సమీపంలో ముత్యాలమ్మకుంట వద్దకు కాపాలకు వెళ్లిన వృద్ధుడు కుంటలో మునిగి మృతి చెందాడు. వివరాలు తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన లింగనబోయిన వెంకన్న(60) గ్రామ సమపం లోని ముత్యాలమ్మకుంట వద్దకు గురువారం రాత్రి కాపాలకు వెళ్లాడు. ఉదయం కుంట వద్ద ఓ కవర్‌లో వెంకన్న దుస్తులు, సెల్‌ఫోన్ కనిపించడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు కుంట వద్దకు చేరుకొని 100కు సమాచారం అందించారు. సర్పంచ్ పగడాల అంజయ్య ఆధ్వ ర్యంలో నీటిలో గాలింపు చర్యలు చేపట్టారు. డోర్నకల్ ఫైర్‌స్టేషన్ సిబ్బంది శ్రీనివాస్, ఎంవీ నాయక్, రాజేశ్వర్, విశ్వనాథ్‌తోపాటు గ్రామస్తులు పడవలు, ఇతర పరికరాలతో వెతికినా ఫలితం లేకపోవడంతో గజ ఈతగాళ్లను రప్పిం చారు. మధ్యాహ్నం వెంకన్న మృతదేహం నీటి అడుగున లభ్యమైంది. వెంకన్న భార్య సంవత్సరం క్రితం మరణించగా ఇద్దరు కుమారులు ఉన్నారు.